క్లుప్తంగా

కేంద్ర మంత్రిని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్



బచ్చన్నపేట: కేంద్ర మంత్రి చౌదరి జయంత్ సింగ్‌ను వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ గురువారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. జనగామలో వృత్తి విద్యా నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు



జనగామ: అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకుని గురువారం జనగామ క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్‌ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, బీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, గుర్రం నాగరాజు, బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, భైరగోని యాదగిరి, దేవునూరి సతీష్, సలీం, రేఖరాజు, వినోద్ తదితరులు ఉన్నారు.

డీసీపీని కలిసిన..



జనగామ డీసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజమహేంద్రనాయక్‌ను ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీకి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని అందించి సత్కరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్, ఆయా సంఘాల జిల్లా బాధ్యులు గద్దల కిషోర్, పైస రాజశేఖర్, తాళ్లపల్లి కుమార్, గండమల్ల ఉదయ్, సందెన రవీందర్, బొట్ల మహేష్, భాస్కర్, అబ్బయ్య, శ్యాంసన్, ఏలియా, శ్రీనివాస్, కుమారస్వామి, శ్రావణ్, తాళ్లపల్లి తేజ, గద్దం సోమరాజు, కష్టమూర్తి, కంతి రాము, శాగ పృథ్వీరాజు, వెంకటేష్, కార్తీక్, చింటూ ఉన్నారు.

నియామకం

కొడకండ్ల/రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి: కొడకండ్ల మండలకేంద్రానికి చెందిన సుంకరనేని సాయిదుర్గ, రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన కీర్తి వెంకటేశ్వర్లు బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులుగా నియామకమయ్యారు. ఈ మేరకు గురువారం జిల్లా అధ్యక్షుడు జంగా రాజవెంకటనరసింహారెడ్డి నియామక ఉత్తర్వులను వారికి అందజేశారు. తమపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, నియామకానికి సహకరించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీజేవైఎం జిల్లా కార్యదర్శులుగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన పూండ్ర నవీన్ రెడ్డి, పాలకుర్తి మండలం చెన్నూరుకు చెందిన కట్కూమోజు రాణాప్రతాప్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'ఆల్బెండజోల్' పంపిణీ



చిల్పూరు: నులిపురుగుల నివారణకు మొదటి విడత ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోని విద్యార్థులకు గురువారం వేసినట్లు మల్కాపూర్ పీహెచ్‌సీ డాక్టర్ కుశాలి తెలిపారు. నేషనల్ డీవార్మింగ్ డేను పురస్కరించుకుని మండలంలోని రాజవరం గ్రామ సమీపంలోని కేజీబీవీ, పలు పాఠశాలల్లో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎస్‌ఓ సోని, ఏఎఎన్‌ఎంలు సంతోష, సుశీలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే చర్యలు

స్టేషన్‌ఘన్‌పూర్: పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని సీఐ ముస్కు రాజు, ఎస్సై నాగరాజు హెచ్చరించారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లిలో కిరాణాషాపులు, పాన్ షాపుల్లో సీఐ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో శివునిపల్లిలో కిరాణాషాపుల్లో గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్న రడపాక శ్రీనివాస్, తోట నర్సయ్య వద్ద రూ.3,450 విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గుట్కాలు విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్కాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

నెల్లుట్లలో ఒకరిపై కేసు నమోదు

లింగాలఘణపురం: నెల్లుట్లలో పొగాకు ఉత్పత్తులను నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న వనమాల చక్రపాణిపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. అదేవిధంగా ప్రజల ఆరోగ్యానికి హానికలిగించే పొగాకు ఉత్పత్తులు అంబర్, ఆర్.ఆర్, కేశవ్, పాన్‌బార్, సాగర్, బుల్‌బుల్ వంటి రూ.1,250 విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



స్టేషన్‌ఘన్‌పూర్: తనిఖీ చేస్తున్న పోలీసులు

'మాటతప్పని రేవంత్‌రెడ్డి'

నర్మెట: ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలను నూరు శాతం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటతప్పని మనిషిగా రైతు రుణమాఫీని సైతం ఏకకాలంలో అమలు చేస్తున్నారని డీసీసీబీ డైరెక్టర్, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక పీఏసీఎస్ భవనంలో గురువారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కాయని సాహసోపేత నిర్ణయాలకు రేవంత్ రెడ్డి బాటవేసారని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నక్కల గట్టయ్య, డైరెక్టర్లు అర్జుల సుధాకర్‌రెడ్డి, కూకట్ల చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, కాశెట్టి బాలు, బాల్‌సింగ్, మల్లేషం, మూల చందర్, ముక్కెర రాజేష్, రమేష్, తీగుళ్ళ భూపతి , భూక్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉపేందర్‌రెడ్డి తదితరులు

సైబర్ మోసాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న రాపెల్లి వెంకటేశ్వర్లు

బచ్చన్నపేట: నేటి సమాజంలో పేపర్ లెస్ వ్యాపారాలు జరుగుతున్నాయని, ఈ క్రమంలో చోటుచేసుకుంటున్న సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు రాపెల్లి వెంకటేశ్వర్లు, రాపెల్లి జ్యోతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు సైబర్ మోసాలపై మహిళలకు అవగాహన కలిగించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు అడిగితే చెప్పకూడదన్నారు. డిజిటల్ సేవ ఆధ్వర్యాన ఉచిత శిక్షణ ఇచ్చి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆసక్తి గల వారు 9985876851 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఏపీఎం నాగేశ్వర్ రావు, సీసీలు విజయలక్ష్మి, నర్సింహులు, తిరుమల గ్రామ సమాఖ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

పెంటయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

జనగామ రూరల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, జనగామ ప్రాంత కార్మిక ఉద్యమ నేత, అమరజీవి ఆకుల పెంటయ్య స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. పెంటయ్య వర్ధంతిని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఏరియాలో పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటయ్య విగ్రహానికి కనకారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్‌గా పెంటయ్య అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. హమాలీ సంఘాన్ని స్థాపించడంలో ముఖ్యపాత్ర పోషించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జిల్లాలో ఇండస్ట్రియల్ రంగాన్ని అభివృద్ధి చేసి, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు గ్యారెంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు, బూడిది గోపి, సుంచు విజయేందర్, బోడ నరేందర్, ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, అజహ రొద్దీన్, భూక్య చందు, ఎండి దస్తగిరి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పెంటయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సెక్యూరిటీగార్డుపై దాడి చేసిన వ్యక్తిని శిక్షించాలి



స్వప్నను పరామర్శిస్తున్న నాయకులు

జనగామ: జిల్లా కేంద్రంలోని చంపక్‌హిల్స్ ఎంసీహెచ్ ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న ఆస్పత్రి సెక్యూరిటీ గార్డు ఆడెపు స్వప్నపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు కోరారు. గురువారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్వప్నను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆస్పత్రిలోకి కొబ్బరి బొండాలను తీసుకెళ్లొద్దు అన్నందుకు ఆ వ్యక్తి స్వప్నతో గొడవ పడి చెయ్యి విరిగేలా కొట్టాడని, అతడిని శిక్షించాలని కోరారు. పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భుక్య చందు నాయక్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, నాయకులు గంగరబోయిన మల్లేష్, రాజ్, రమేష్ ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

రఘునాథపల్లి: కోమళ్ల గ్రామానికి చెందిన కన్నారపు ప్రవీణ్ గురువారం గ్రామ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు తనవంతుగా ఎప్పటికీ సాయం చేస్తానన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీని అందజేసిన ప్రవీణ్‌ను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. నాయకులు మేకల నరేందర్, వెంకటేష్‌యాదవ్, కుమారస్వామి, మురళి, అన్నపురెడ్డి, కుమారస్వామి, యాదగిరి, రాజు, యాకస్వామి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న ప్రవీణ్

కుర్చపల్లికి సబ్‌స్టేషన్ మంజూరు

రఘునాథపల్లి: మండలంలోని కుర్చపల్లికి 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు రూ 2. 25 కోట్లు మంజూరయ్యాయి. నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం రూ 2.25 కోట్లు మంజూరు కావడంతో కుర్చపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పొర్నంది చిట్టిబాబు ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబుతో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్యే కృషితోనే సబ్‌స్టేషన్ మంజూరైనట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్‌లు తోటకూరి రమేష్, మినుకూరి దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లి రవీందర్‌రెడ్డి నారగోని కుమార్, తోటి మల్లారెడ్డి, వెంకటయ్య, రాజు, వాసుదేవరెడ్డి, రమేష్, అశోక్ ఉన్నారు.



ఎమ్మెల్యే శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రెవెన్యూ ఉద్యోగులపై దాడిని ఖండించాలి



బచ్చన్నపేట: నిరసన తెలుపుతున్న తహసీల్దార్ విశాలాక్షి తదితరులు



తరిగొప్పుల: నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిబ్బంది



దేవరుప్పుల: తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిబ్బంది

బచ్చన్నపేట: రెవెన్యూ ఉద్యోగులపై పెరుగుతున్న దాడులను ఖండించాలని తహసీల్దార్ విశాలాక్షి కోరారు. గురువారం తహసీల్ ఎదుట రెవెన్యూ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ తహసీల్‌లో విధులు నిర్వహిస్తున్న ఎంఆర్‌ఐ వెంకట్‌రెడ్డిపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసి ఆర్‌ఐని సస్పెండ్ చేయాలనడం సమంజసం కాదన్నారు. వెంటనే ఆర్‌ఐ సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డీటీ ఫణి కిషోర్, ఎంఆర్‌ఐ శ్రీనివాస్‌చారి, ఉద్యోగులు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ సిబ్బంది నిరసన

దేవరుప్పుల: మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ ఎంఆర్‌ఐపై దాడిని ఖండిస్తూ స్థానిక రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ పిలుపు మేరకు మధ్యాహ్నభోజన సమయంలో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ హుస్సేన్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రాజు, సీనియర్ సహాయకులు కృపాకర్‌రెడ్డి, జూనియర్ సహాయకులు వెంకటేష్, శ్రీధర్,మనోజ్‌కుమార్, భాగ్యలక్ష్మి, అరుణజ్యోతి, మంజుల, రాజు, మహేందర్, చంద్రయ్య,యాకయ్య పాల్గొన్నారు.

ఎంఆర్‌ఐ సస్పెండ్ సరికాదు

తరిగొప్పుల: మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌కు చెందిన ఎంఆర్‌ఐను సస్పెండ్ చేయడం సరికాదని వెంటనే ఆయనను విధుల్లోకి తీసుకోవాలని బచ్చన్నపేట మండలం టీఎన్‌జీఓస్ అధ్యక్షుడు రవీందర్ అన్నారు. ఎంఆర్‌ఐ సస్పెండ్‌పై నిరసన వ్యక్తం చేస్తూ గురువారం నాయబ్ తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. నిస్వార్థంగా సేవలు అందించేటటువంటి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఢిల్లీకి వెళ్లిన యూత్ కాంగ్రెస్ నాయకులు



పార్లమెంట్ ముట్టడిలో యూత్ కాంగ్రెస్ నాయకులు

జనగామ: నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన పార్లమెంట్ ముట్టడికి జనగామ యూత్ కాంగ్రెస్ నాయకులు వెళ్లారు. గురువారం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేల కుటుంబ సభ్యుల కోసం నీట్ పేపర్ లీకేజీ చేశారని ఆరోపించారు. దేశ చరిత్రలో పేపర్ లీకేజీ తేదీని చీకటి రోజుగా భావించాలన్నారు. 23 లక్షల మంది విద్యార్థులకు యువజన కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. చెట్కూరి కమలాకర్ యాదవ్, రా జేష్ నాయక్, బనుక ప్రభాకర్ యాదవ్, హరీష్ గౌ డ్, హరికృష్ణ, యాకన్న, ప్రవీణ్ యాదవ్, అభి రాం నాయక్, రాజు, రమేశ్‌తోపాటు తదితరులు పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో భూసారం పెంపు

దేవరుప్పుల: పచ్చిరొట్టతో భూసారం పెరుగుదలతోపాటు పంట సాగు పెట్టుబడి తగ్గుతుందని ఏఈఓ సూదగాని సాగర్ సూచించారు. గురువారం మండలంలోని కామారెడ్డిగూడెంలో ఆవుల ప్రభాకర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏపుగా పెరిగిన జీలుగ క్షేత్రాన్ని పలువురు రైతులతో సందర్శించి అవగాహన కల్పించారు.

విద్యార్థులకు తీరిన నీటి కష్టాలు



పాఠశాలకు సరఫరా అవుతున్న భగీరథ నీరు

కొడకండ్ల: మండలంలోని గిర్నితండా శివారులోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో రెండు రోజులుగా నీటి సమస్య నెలకొని విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాల సమీపంలోని విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసే క్రమంలో పైపులైన్ దెబ్బతిని నీటి సరఫరా నిల్చిపోవడంతో బాలికలు బావుల వద్దకెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి వెంటనే స్పందించి అధికారులతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్‌ను దగ్గరుండి పనులు చేయించి నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించింది. వెంటనే సురేష్‌నాయక్ పాఠశాలకు వెళ్లి పైపులైన్ నిర్మాణం చేయించి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయించి బాలికలకు నీటి కష్టాలను తీర్చారు. నీటి సమస్య తెలిసిన వెంటనే చొరవ తీసుకొని పరిష్కరించిన ఎమ్మెల్యేకు పాఠశాల యాజమాన్యం, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.

సత్కారం

దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూరు గ్రామ ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న భద్రయ్య పదోన్నతిపై బదిలీ కావడంతో గ్రామస్తులు గురువారం ఆయనను ఘనంగా సత్కరించారు. గత కొన్నాళ్లుగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తూ విద్యాభివృద్ధికి పాటుపడిన తీరుపై కొనియాడారు. నల్ల ఉమేష్, రుద్రోజు పురుషోత్తం, మానుపాటి వెంకటేష్, దుబ్బ రాజశేఖర్, చంద్రగిరి సంపత్, మలిపెద్ది వెంకటేష్, మానుపాటి ఉపేందర్, ఒగ్గు మల్లేష్, ఆకవరం రాజు, జోగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



భద్రయ్యను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

బచ్చన్నపేట: ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని డీఈఓ రాము అన్నారు. గురువారం మండలంలోని బండనాగారం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందారం లక్ష్మయ్య పదవీ విరమణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగులు నిబద్ధతతో పని చేసినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి. అనంతరం లక్ష్మయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీఎల్‌సీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, నోడల్ అధికారి మూర్తి, ఎంఈఓ భగవాన్, రాష్ట్ర నాయకులు అశోక్‌కుమార్, నాగిరెడ్డి, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ ఇజ్జగిరి బాల్‌లక్ష్మి, నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ రాము

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



చిల్పూరు: ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు



మల్కాపూర్‌లో..



బచ్చన్నపేట: వృద్ధులతో శివకుమార్‌గౌడ్

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన మాచర్ల సాయికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, గురువారం మృతుడి తల్లిదండ్రులు రమేష్–కోమళలకు నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, చిల్పూరు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్, మాజీ ఎంపీటీసీ సంపత్, కొంరయ్య, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

స్నేహితుల సాయం

మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001–02లో 10వ తరగతి చదువుకున్న కొత్తగట్టు అంబదాస్ అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం దశదిన ఖర్మ సందర్భంగా పూర్వ విద్యార్థులు తండ చిరంజీవి, శ్రీనివాస్, మల్లేషం, రాజు, అనీల్ రూ. 70వేల నగదును మృతుడి భార్య లావణ్య పిల్లలకు అందజేశారు.

అలింపూర్‌లో..

బచ్చన్నపేట: మండలంలోని ఆలింపూర్ గ్రామంలో చాడ సిద్ధమ్మ గురువారం మృతి చెందింది. కాగా బాధిత కుటుంబానికి గ్రామస్తులు సిద్ధమ్మ అంత్యక్రియలకు రూ. 40 వేల సాయం అందజేశారు.

వృద్ధులకు చేయూత

మండలంలోని కొన్నె గ్రామంలో వృద్ధులకు సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ చేయూతను అందించారు. గ్రామానికి చెందిన 150 మంది వృద్ధులకు ఆయన చేతి కర్రలను గురువారం అందజేశారు. సిద్దిరాములు, నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, భద్రయ్య తదితరులు ఉన్నారు.

మండల పరిషత్ నిధులపై సమావేశం నిర్వహించాలి

చిల్పూరు: గత నాలుగున్నర సంవత్సరాలుగా మండల పరిషత్ ద్వారా మండలానికి వచ్చిన నిధులు, ఖర్చులపై ప్రత్యేక మండల సర్వసభ్య సమావేశం వెంటనే నిర్వహించాలని వెంకటాద్రిపేట–వెంకటేశ్వరపల్లి గ్రామాల ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం కుమార్ విలేకరుతో మాట్లాడారు. ఎప్పుడు సర్వసభ్య సమావేశం జరిగినా మండల అభివృద్ధికి వచ్చిన నిధులు, ఖర్చులు చూపించాలని అడిగితే పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల నిర్వహించిన సమావేశంలోనూ అడిగితే 15 రోజుల్లో వివరాలు అందిస్తామని ఎంపీడీఓ హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా స్పందించడం లేదన్నారు. త్వరలో ఎంపీటీసీ పదవీకాలం ముగుస్తున్నందున వెంటనే సమావేశం నిర్వహించాలన్నారు. సోమవారం వరకు నిర్వహించకుంటే మండల పరిషత్ ఎదుట నిరసన కార్యక్రమం చేపడ్తామని అన్నారు.

బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలిపివేయాలి

జఫర్‌గఢ్: కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలిపివేసి సింగరేణికే నేరుగా అప్పగించాలని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి మణిహారంగా ఉన్న సింగరేణి సంస్థలను దివాలా తీసేలా మోదీ ప్రభుత్వం చర్యలు చేపడుతూ, బొగ్గు బ్లాక్‌ల వేలం వేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఒకవైపు బొగ్గు గనులను వేలం వేస్తుంటే మరోవైపు సింగరేణిని ప్రైవేటీకరించబోమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వేలం పాటను తక్షణమే రద్దు చేసి సింగరేణికి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర సంపదను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడం సరికాదన్నారు. నాయకులు ఎండీ యాకుబ్ పాష, చంద్రమౌళి, పెండ్యాల సమ్మయ్య, దూడయ్య, యాదగిరి, కలకోట ప్రభాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.